క్లుప్తంగా

నేడు మండల పరిషత్ సమావేశం

ఆగిరిపల్లి: ఎంపీపీ గోళ్ల అనూష అధ్యక్షతన మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉదయం 11 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శామ్యూల్ తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని పేర్కొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

జి.కొండూరు: ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని మైలవరం నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలనాధికారి నరీందర్ సింగ్ బాలి అన్నారు. జి.కొండూరు, కట్టబడిపాలెం, కవులూరు, వెలగలేరు, ముత్యాలంపాడు, ఆత్కూరు, చెవుటూరు, వెంకటాపురం, కుంటముక్కల, గుర్రాజుపాలెం గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కవులూరు గ్రామస్తులతో ఆయన మాట్లాడారు. ఓటు హక్కు వినియోగం వలన కలిగే ప్రయోజనాలు, వినియోగించుకునే విధానంపై అవగాహన కల్పించారు. ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

స్వామిదాసుకే మైనార్టీల మద్దతు

తిరువూరు: తిరువూరు పట్టణ మైనారిటీ వర్గాలు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసుకు మద్దతు ఇస్తున్నారని నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షుడు షేక్ జాకీర్ తెలిపారు. సోమవారం రాత్రి తిరువూరు ముస్లిం బజారులో మైనార్టీల సమావేశం నిర్వహించారు. ముస్లింల సంక్షేమానికి వైఎస్సార్ సీపీ కృషి చేస్తున్నందున మే 13న జరుగనున్న పోలింగ్‌లో తిరువూరు నియోజకవర్గ అభ్యర్థి స్వామిదాసుకు, విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్ (నాని)కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. మైనారిటీ నాయకులు గుంటూరు మస్తాన్, నాగుల్‌మీరా, రాజ్‌మహ్మద్, ఖాసిం, గాలిబ్, సిజ్జి తదితరులు పాల్గొన్నారు.

సారా విక్రేతకు జరిమానా

తిరువూరు: చట్టవ్యతిరేకంగా సారా అమ్ముతున్న ఒక వ్యక్తికి ఎ.కొండూరు తహసీల్దార్ సోమవారం రూ.30 వేల జరిమానా విధించారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో తిరువూరు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎ.కొండూరుకు చెందిన భరోతు హరిబాబు సారా విక్రయిస్తుండగా అరెస్టు చేసి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేయగా రూ.30 వేల జరిమానా విధించారు. గంపలగూడెం మండలం ఊటుకూరులో తెలంగాణ మద్యాన్ని తరలిస్తూ పట్టుబడిన భూతపాటి సపోలు నుంచి 50 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నామని, షేక్ మస్తాన్ అనే మరో వ్యక్తి కూడా తెలంగాణ మద్యం విక్రయిస్తూ పట్టుబడగా గంపలగూడెం తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశామని చెప్పారు.

పింఛన్ల సొమ్ము బ్యాంకు ఖాతాలకు జమ

ముసునూరు: మే ఒకటవ తేదీ నుంచి సామాజిక పింఛన్లను పింఛన్‌దారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని ఎంపీడీఓ పద్మావతీదేవి తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ పింఛన్ల సొమ్ము ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా పింఛన్‌దారు ఆధార్ నంబర్‌కు అనుసంధానమైన బ్యాంకు ఖాతాకు జమ అవుతుందన్నారు. దివ్యాంగులు, మంచం నుంచి లేవలేని స్థితిలో ఉన్నవారికి, ఆధార్ అనుసంధానం లేని బ్యాంకు ఖాతాదారులకు, సచివాలయ సిబ్బంది మే నెల ఒకటో తేదీ నుంచి ఐదో తేదీ వరకు లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేస్తారని తెలిపారు.

తాగునీటి సరఫరాకు ప్రాధాన్యం

చాట్రాయి: మండలంలోని అన్ని గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీపీ లంకా నిర్మల అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడుతూ వేసవిలో తాగు నీటి సరఫరాకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పలు శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మంగా కుమారి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు చల్లగుళ్ల జగన్‌మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో బీసీలకు పెద్దపీట

ఆగిరిపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బీసీల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని నూజివీడు నియోజకవర్గ పరిశీలకుడు గౌరుముచ్చు గోపాల్ యాదవ్ అన్నారు. నెక్కలం గొల్లగూడెం, చిన్న ఆగిరిపల్లి, సీతారామపురం, ఎస్ ఏ పేట, శోభనాపురం, ఆగిరిపల్లిలో యాదవులతో ఆయన ఆత్మీయ సమావేశం సోమవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో యాదవులకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చారని చెప్పారు. యాదవ సామాజికవర్గానికి చెందిన కారుమూరు సునీల్ కుమార్ యాదవ్‌కి ఎంపీ టిక్కెట్ ఇచ్చారని, రాష్ట్ర వ్యాప్తంగా యాదవ సామాజిక వర్గానికి రాజ్యసభ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, కార్పొరేషన్ చైర్మన్లు, సొసైటీ అధ్యక్షులు, జెడ్పీటీసీ సభ్యుల పదవులు ఇచ్చారని వివరించారు. జగన్‌మోహన్‌రెడ్డికి అండదండలు అందించాలని ఆయన కోరారు. ఎప్పుడు అందుబాటులో ఉండే వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకా వెంకట ప్రతాప్ అప్పారావుని, ఎంపీ అభ్యర్థి సునీల్ కుమార్ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. జెడ్పీటీసీ పిన్నిబోయిన వీరబాబు, పార్టీ మండల అధ్యక్షుడు పల్లగాని నరసింహారావు, జిల్లా ఉపాధ్యక్షురాలు సుజనా కుమారి, సర్పంచ్ లింగవరపు రమేష్, ఎంపీటీసీ గుర్రం శ్రీనివాసరావు, నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించండి

ఎంపీ కేశినేని నాని

ఇబ్రహీంపట్నం: ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించాలని వైఎస్సార్ సీపీ విజయవాడ ఎంపీ అభ్యర్థి, సిట్టింగ్ ఎంపీ కేశినేని నాని అన్నారు. వైఎస్సార్ సీపీ మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావుతో కలిసి మండలంలోని చిలుకూరు, దాములూరు, కాచవరం గ్రామాల్లో సోమవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారికి అడుగడుగునా ప్రజలు హారతి పట్టి స్వాగతం పలికారు. కేశినేని నాని మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమం, అభివృద్ధి కొనసాగుతాయని అన్నారు. 2019లో ఇచ్చిన మేనిఫెస్టోను 99 శాతం అమలు చేశారని చెప్పారు. 2024 ఎన్నికల మేనిఫెస్టోలో పథకాలు కొనసాగిస్తూ అధిక నిధులు కేటాయించారన్నారు. ఇందులో భాగంగా వైఎస్సార్ చేయూత రూ.75 వేలు నుంచి రూ.1.50 లక్షలకు పెంచారని, కాపు నేస్తం రూ.1.20 లక్షలు చేశారన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా సర్నాల తిరుపతిరావు, ఎంపీ అభ్యర్థిగా తనకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. జెడ్పీ వైస్ చైర్మన్ గరికపాటి శ్రీదేవి, జెడ్పీటీసీ సభ్యురాలు అమర్లపూడి కీర్తిసౌజన్య, జ్యేష్ఠ శ్రీనాథ్, సర్పంచ్‌లు ఆర్.నాగరాజు, డి.రాజేంద్రప్రసాద్, ఎంపీటీసీలు నాగేశ్వరరావు, రంగస్వామి, నాయకులు బొంత సాంబశివరావు, చింకా శ్రీనివాసరావు, ఎస్‌డీ జానీ, గ్రామ కన్వీనర్లు జె.వెంకటేశ్వరరావు, డి.రవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



దాములూరులో ప్రచారం చేస్తున్న ఎంపీ కేశినేని నాని, తిరుపతిరావు



కొండపల్లి 29వ వార్డులో ప్రచారం చేస్తున్న సర్నాల మణికంఠ

కొండపల్లి 29వ వార్డులో..

కొండపల్లి 29వ వార్డులో సర్నాల తిరుపతిరావు విజయాన్ని కాంక్షిస్తూ ఆయన కుమారుడు సర్నాల మణికంఠ ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి ఓట్లు అభ్యర్థించారు. రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మిక్కిలి శరభయ్య, పోరంకి శ్రీనివాసరాజు, వార్డు కౌన్సిలర్లు గుంజా శ్రీనివాస్, బాడిశ నాగరాజకుమారి, ఆనంద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలకు సేవచేసే అవకాశం కల్పించండి..

కిలేశపురం(ఇబ్రహీంపట్నం): సామాన్యుడైన నన్ను మీలో ఒకడిగా భావించి ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని వైఎస్సార్ సీపీ మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు కోరారు. కిలేశపురంలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గంగానమ్మ ఆలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ కార్యాలయాన్ని జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ గరికపాటి శ్రీదేవి, జెడ్పీటీసీ అమర్లపూడి కీర్తి సౌజన్య, వైస్ ఎంపీపీ బాణావత్ నాగబాలమ్మతో కలిసి ప్రారంభించారు. సుగాలీ ఏరియాలో ఆయనకు అడుగడుగునా హారతులు పట్టారు. సుగాలీలు హుషారుగా నృత్యాలు చేస్తూ ఆద్యంతం పర్యటనకు ఆకర్షణగా నిలిచారు. ఇబ్రహీంపట్నం ఫెర్రీలో నియోజకవర్గ పరిశీలకుడు కర్ర హర్షవర్ధన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. బీసీ సెల్ జిలా అధ్యక్షుడు నిడుముక్కల శివశంకరరావు, బాణావత్ బాలాజీ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే పథకాలు కొనసాగుతాయి

సర్నాల నాగలక్ష్మి



మైలవరం: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని వైఎస్సార్ సీపీ మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు సతీమణి సర్నాల నాగలక్ష్మి అన్నారు. మైలవరంలోని ఎర్ర చెరువులో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీల వద్దకు సోమవారం ఉదయం వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. తిరిగి ముఖ్యమంత్రిగా జగనన్న అధికారంలోకి వస్తేనే ఈ పథకాలు కొనసాగుతాయన్నారు. గతంలో ఎన్నడూ జరగని సంక్షేమం, అభివృద్ధి ఈ ప్రభుత్వంలోనే జరిగిందన్నారు. మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థిగా స్థానికుడు, మీలో ఒకడైన సర్నాల తిరుపతిరావును జగనన్న ప్రకటించారని చెప్పారు. ఎంపీ అభ్యర్థిగా కేశినేని నానిని, ఎమ్మెల్యే అభ్యర్థిగా తిరుపతిరావును ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

వైఎస్సార్ సీపీ తిరువూరు ఎమ్మెల్యే అభ్యర్థి స్వామిదాసు

పుట్రేల (విస్సన్నపేట): పేదల సంక్షేమమే లక్ష్యంగా పార్టీల కతీతంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ తిరువూరు ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు అన్నారు. పుట్రేల పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులు ఆయనకు హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. స్వామిదాసు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు మించి నవరత్న పథకాల ద్వారా పేదలకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఎంతో మేలు చేసిందన్నారు. కులమతాలు, పార్టీలకు అతీతంగా అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారుని ఖాతాకే జమచేశారని చెప్పారు. విశ్వసనీయకు మారుపేరుగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు తమ హృదయాల్లో నిలుపుకున్నారని చెప్పారు. మంచి చేశారు కాబట్టే ధైర్యంగా ప్రజల మధ్యకు వెళ్లి ఓట్లు అడుగుతున్నామన్నారు. పేదలు విద్యావంతులు అయితేనే అన్ని విధాలా అభివృద్ధి చెందుతారని నాడు- నేడు పథకంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరిచి ఆంగ్లమాధ్యమంలో విద్యా బోధన అందించి ఎంతో ఉపయోగకరమైన పథకాలను అమలు చేశారని వివరించారు. పేదలకు మంచి చేశారు కాబట్టే తిరిగి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. గతంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారని వివరించారని, అందుకే ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా స్థానికుడైన తనకి, ఎంపీ అభ్యర్థిగా కేశినేని శ్రీనివాస్ (నాని)కి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ మద్దిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి, సర్పంచ్ కారుమంచి స్వాతి, ఉప సర్పంచ్ ఎం. వెంకటేశ్వరరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఎస్. అంజిరెడ్డి, నాగేశ్వరరావు, గ్రామ ప్రముఖుడు రేగళ్ల ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.



జానలగడ్డలో ప్రచారం చేస్తున్న స్వామిదాసు

అన్ని వర్గాలకు మేలు ..

పుట్రేల (విస్సన్నపేట): అన్నివర్గాలకు మేలు చేసేలా ఎన్నికల మేనిఫెస్టో ఉందని వైఎస్సార్ సీపీ తిరువూరు ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు అన్నారు. పుట్రేల గ్రామంలో సోమవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశ్వసనీయతకు మారుపేరుగా నిలిచారని చెప్పారు. సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా 2024 మేనిఫెస్టోను ప్రకటించారని వివరించారు. మహిళలకు అనేక పథకాలు అమలు చేసి ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందేలా కృషి చేశారని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే జ్యేష్ఠ రమేష్‌బాబు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీకి లభిస్తున్న ప్రజాదరణ చూసి టీడీపీ నాయకులు ఓర్వలేకపోతున్నారని విమర్శించారు. మేనిఫెస్టో అందరికీ ఆమోదయోగ్యంగా ఉందన్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ మద్దిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి, సర్పంచ్ కారుమంచి స్వాతి, గ్రామ ప్రముఖుడు రేగళ్ల ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

మైలవరం బరిలో 12 మంది అభ్యర్థులు

మైలవరం: మైలవరం నియోజకవర్గంలో 2024 ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ అనంతరం 12 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని నియోజకవర్గ ఎన్నికల అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ పి. సంపత్ కుమార్ తెలిపారు. వీరికి గుర్తులు కూడా కేటాయించామని చెప్పారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థి సర్నాల తిరుపతిరావుకు ఫ్యాన్ గుర్తు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొర్ర కిరణ్‌కు హస్తం గుర్తు, టీడీపీ అభ్యర్థి వసంత వెంకట కృష్ణప్రసాద్‌కు సైకిల్ గుర్తు, బహుజన సమాజ్‌వాది పార్టీ అభ్యర్థి గాలంకి వెంకటేశ్వరరావుకు ఏనుగు గుర్తును కేటాయించామన్నారు. రాష్ట్ర గుర్తింపు పొందిన పార్టీల అభ్యర్థులతోపాటు స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులు కేటాయించామని చెప్పారు. కాగా స్వతంత్ర అభ్యర్థి వల్లభనేని నాగపవన్ కుమార్‌కు గాజు గ్లాస్ గుర్తు కేటాయించామని వివరించారు.



సర్నాల తిరుపతిరావు వైఎస్సార్ సీపీ



వసంత వెంకట కృష్ణ ప్రసాద్ తెలుగుదేశం

తిరువూరులో 12 మంది అభ్యర్థుల పోటీ

తిరువూరు: మే 13న జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తిరువూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 12 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. సోమవారం నామినేషన్ల ఉపసంహరణ సందర్భంగా ఇండిపెండెంట్ అభ్యర్థి కొలికపోగు శ్రీనివాసరావు పోటీ నుంచి తప్పుకున్నారు. నల్లగట్ల స్వామిదాస్ (వైఎస్సార్ సీపీ), కొలికపూడి శ్రీనివాసరావు (టీడీపీ), లక్కెపోగు వందనకుమార్ (బీఎస్పీ), లాం తాంతియా కుమారి (కాంగ్రెస్)తోపాటు ఇతర పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు బరిలో ఉన్నారు. వీరికి గుర్తులు కేటాయించారు.



నల్లగట్ల స్వామిదాసు వైఎస్సార్ సీపీ



కొలికపోగు శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ

నూజివీడు బరిలో నిలిచిన అభ్యర్థులు

నూజివీడు: వచ్చే నెలలో నిర్వహించే అసెంబ్లీ ఎన్నికల్లో నూజివీడు నుంచి పోటీ చేసే అభ్యర్థులు ఖరారయ్యారు. 15 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా, అందులో ముగ్గురి నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. సోమవారం ఇద్దరు నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. దీంతో 10 మంది అభ్యర్థులు పోటీలో మిగిలారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా మేకా ప్రతాప్ అప్పారావు, టీడీపీ నుంచి కొలుసు పార్థసారథి, కాంగ్రెస్ నుంచి మరీదు కృష్ణ, బీఎస్పీ నుంచి చలిగంటి వెంకటేష్, ఇతర పార్టీల అభ్యర్థులతోపాటు పలువురు స్వతంత్ర అభ్యర్థులు పోటీ పడుతున్నారు. వీరికి గుర్తులు కేటాయించారు.



మేకా వెంకట ప్రతాప్ అప్పారావు వైఎస్సార్ సీపీ



కొలుసు పార్థసారథి తెలుగుదేశం పార్టీ

ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాం

నూజివీడు ఎమ్మెల్యే అభ్యర్థి మేకా ప్రతాప్ అప్పారావు

చాట్రాయి: ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. సోమవారం రాత్రి మండలంలోని మంకొల్లు, చీపురుగూడెం, కోటపాడు గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పేదల సంక్షేమానికి దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయనన్ని పథకాలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేశారని చెప్పారు. సంక్షేమ పథకాలతో పేదలు ఆర్థికాభ్యున్నతి సాధిస్తుంటే చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. 2014లో మేనిఫెస్టోలో చంద్రబాబు ఇచ్చిన హామీల్లో రైతు రుణమాఫీ, డ్వాక్రా రుణాల మాఫీ, నిరుద్యోగ భృతి హామీలలో ఏ ఒక్కటైనా నెరవేర్చాడా అని ఆయన ప్రశ్నించారు. మళ్లీ అమలు సాధ్యం కాని హామీలు ఇస్తున్నాడని ఎద్దేవా చేశారు. చంద్రబాబు పాలనకు, జగన్ పాలనకు ఉన్న తేడాను గమనించాలని ఆయన ప్రజలు కోరారు. నూజివీడు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. పథకాలు ఠంఛన్‌గా రావాలంటే వైఎస్ జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా కారుమూరి సునీల్ యాదవ్‌ని ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. వివిధ విభాగాల నాయకులు, ప్రజాప్రతినిధులు దేశిరెడ్డి రాఘవరెడ్డి, మిద్దె బాలకృష్ణ, చెలికాని బాబ్జీ, కారంగుల వాసు, ఓబిళ్లనేని వెంకటేశ్వరావు, చీకటి శ్రీనివాసరావు, ఓబిళ్లనేని సరోజనీ, పరసా సత్యనారాయణ, మోరంపూడి స్వరూపరాణి, చెలికాని ఉషారాణి పాల్గొన్నారు



చీపురుగూడెంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ప్రతాప్

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమం

నూజివీడు: వైఎస్సార్ సీపీకి ఓటేస్తే రాష్ట్రం అభివృద్ధి చెందడమే కాకుండా, సంక్షేమ పాలన కొనసాగుతుందని ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు తనయుడు మేకా వేణుగోపాల అప్పారావు (చంటినాయన) అన్నారు. పట్టణంలోని 11, 12 వార్డుల్లో సోమవారం రాత్రి ఆయన ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. సంక్షేమ పథకాల వల్ల కలిగిన లబ్ధిని ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థించారు. చంటినాయన మాట్లాడుతూ చంద్రబాబు చెప్పేవన్నీ మోసపూరిత హామీలేనని విమర్శించారు. నూజివీడు నియోజకవర్గంలో గత ఐదేళ్లలో ఎంతో అభివృద్ధి చేశామని వివరించారు. ప్రతిఒక్కరూ వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు శీలం రాము, మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము వెంకటేశ్వరరావు, కౌన్సిలర్ గాదెరెడ్డి శ్రీలత, మాజీ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, నాయకులు మలిశెట్టి శ్రీనివాస్, పార్టీ ముస్లిం మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ యూనస్‌పాషా (గబ్బర్), బసవా వినయ్, కొండూరు శివప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ మద్దిరాల కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

అందరికీ లబ్ధి చేకూర్చిన సీఎం జగన్

నల్లగట్ల సుధారాణి

తిరువూరు: పేదలందరికీ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ నల్లగట్ల సుధారాణి కోరారు. సోమవారం తిరువూరు 19వ వార్డులో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసుకు మద్దతుగా ఆయన సతీమణి సుధారాణి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గత ఐదేళ్లలో ప్రతి కుటుంబానికీ లబ్ధి చేకూర్చిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మళ్లీ వస్తేనే వాటి సంక్షేమ పథకాల కొనసాగింపునకు అవకాశం ఉంటుందని, ఇతర పార్టీలకు అవకాశమిస్తే పథకాలు ఆగిపోతాయని వివరించారు. తిరువూరు నియోజకవర్గానికి స్థానికుడైన స్వామిదాసును, విజయవాడ ఎంపీ అభ్యర్థిగా మూడోసారి కేశినేని నానిని అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



తిరువూరులో ప్రచారం చేస్తున్న సుధారాణి

సామాజిక న్యాయం వైఎస్సార్ సీపీకే సాధ్యం

రెడ్డిగూడెం: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే సామాజిక న్యాయం జరుగుతుందని, 2024 మేనిఫెస్టోలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేశారని రెడ్డిగూడెం మండల పరిషత్ ఉపాధ్యక్షులు చాట్ల రాబర్ట్స్ అన్నారు. రెడ్డిగూడెంలో సోమవారం విలేకరులతో రాబర్ట్స్ మాట్లాడారు. ఏదైతే అమలు చేయగలమో వాటిని మాత్రమే సీఎం వైఎస్ జగన్ మేనిఫెస్టోగా విడుదల చేశారని చెప్పారు. అధికారం కోసం సాధ్యం కాని హామీలు ఇవ్వడం, డిలీట్ చేయడం, మోసం చేయడం టీడీపీ నైజమని విమర్శించారు. మే 13న జరుగనున్న ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. రెడ్డిగూడెం సర్పంచ్ మల్లాది రాణి, వార్డు సభ్యులు చాట్ల ఇమ్మానుయేలు, చాట్ల రత్తయ్య, మల్లాది బాబు, చింతిరాల అమోసు, చింతిరాల రాముడు, మల్లాది సూరిబాబు పాల్గొన్నారు.

మంద కృష్ణమాదిగ మాటలు నమ్మకండి

ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి సువర్ణరాజు

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): మాదిగ సామాజిక వర్గం మంద కృష్ణమాదిగ మాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి సువర్ణరాజు కోరారు. మాదిగలకు అండగా నిలుస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని బలపర్చి మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కొండపల్లి ఏబీఎంపేటలో ఏపీ ఎమ్మార్పీఎస్ సమావేశం సోమవారం జరిగింది. ఆయన మాట్లాడుతూ మంద కృష్ణమాదిగ టీడీపీకి ఇచ్చిన మద్దతును సీమాంధ్ర మాదిగలుగా మేము వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. తెలంగాణలో బీజేపీకి మద్దతిచ్చి ఏమి సాధించారని మంద కృష్ణమాదిగను ప్రశ్నించారు. బీజేపీ అధికారంలోకి వస్తే 100 రోజుల్లో వర్గీకరణ చేస్తామని మాదిగలను మోసం చేసిందన్నారు. కేంద్ర పరిధిలోని వర్గీకరణపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని టార్గెట్‌చేసి మాట్లాడటంలో మీ ఆంతర్యం ఏమిటని నిలదీశారు. కేంద్ర పరిధిలోని వర్గీకరణ అంశంపై రాష్ట్ర ప్రభుత్వాలను బ్లాక్ మెయిల్ చేయడం మాదిగలను వంచించడమే అని అన్నారు. అనేక సంక్షేమ పథకాలతో పేదలను ఆదుకుంటున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని మాదిగలకు పిలుపు ఇచ్చారు. మాదిగ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మేదర సురేష్ మాదిగ, ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి మంద నాగమల్లేశ్వరరావు, ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షుడు డొమినిక్ నూడుతల్లి ఐలు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు నల్లమోతు సురేష్, సందిపాము రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దాసరి సువర్ణరాజు తదితరులు

రేపు ముత్యాలమ్మ ఆలయ వార్షికోత్సవం

గంపలగూడెం: గంపలగూడెం ముత్యాలమ్మ ఆలయ వార్షికోత్సవం బుధవారం నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 7 గంటలకు అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం, విశేష అలంకరణ, మల్లెపూలతో అర్చన జరుగుతుందన్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్నసమారాధన నిర్వహిస్తామని చెప్పారు.

నేడు ఓటర్ల అవగాహనా కార్యక్రమం

తిరువూరు: ఓటర్ల అవగాహనా కార్యక్రమం మంగళవారం సాయంత్రం నిర్వహిస్తామని రెవెన్యూ డివిజినల్ అధికారి కె. మాధవి తెలిపారు. ఆర్డీఓ కార్యాలయ ఆవరణలో సాయంత్రం 4 గంటలకు జరిగే నాలుగు మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు, ఏఎన్ఎంలు, వైఎస్సార్ క్రాంతి పథం సిబ్బంది పాల్గొనాలని కోరారు.

జారుకున్న ముద్దరబోయిన

- బేరం కుదరడంతో నామినేషన్ వెనక్కి
- నియోజకవర్గంలో సర్వత్రా దీనిపైనే చర్చ

నూజివీడు: నిన్నటి వరకు బీరాలు పలికిన మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు నూజివీడు నియోజకవర్గం ఎన్నికల బరి నుంచి తప్పుకున్నారు. నామినేషన్ల చివరిరోజైన సోమవారం తన నామినేషన్‌ను, తన భార్య నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. టీడీపీ అధిష్టానం జరిపిన మంతనాల్లో కోట్ల రూపాయలకు బేరం కుదరడం, పార్టీ అధికారంలోకి వస్తే నామినేటెడ్ పదవిని కూడా ఇస్తామని ఎర వేయడంతో ముద్దరబోయిన తన నామినేషన్‌ను వెనక్కు తీసుకున్నారనే ప్రచారం పెద్ద ఎత్తున సాగుతోంది. 2024 ఎన్నికల్లో ముద్దరబోయినకు కాకుండా పెనమలూరు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేగా ఉండి టీడీపీలో చేరిన కొలుసు పార్థసారథికి టీడీపీ నూజివీడు టిక్కెట్ ఇచ్చారు. దీంతో ముద్దరబోయిన తనకు చంద్రబాబు అన్యాయం చేశారంటూ టీడీపీకి రాజీనామా చేశారు. టీడీపీ అభ్యర్థిని ఓడించి తీరుతానని, స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో తనకు చంద్రబాబు అన్యాయం చేశారని, తనకు అండగా ఉండాలని ప్రచారం చేశారు. దీంతో యాదవ సామాజికవర్గ ప్రజలు ముద్దరబోయినకు అండగా ఉండేందుకు సిద్ధమయ్యారు. కానీ టీడీపీ అధిష్టానం నుంచే కాకుండా పార్టీలోని పలువురు నాయకుల నుంచి ఒత్తిడి పెరగడం, అధికారంలోకి రాగానే కీలక పదవిని అప్పగిస్తామంటూ రాయబారాలు నడపడంతో ముద్దరబోయిన ప్రలోభానికి లొంగిపోయారు. ఈ వ్యవహారంలో టీడీపీ ఏలూరు ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్‌యాదవ్ కీలకపాత్ర వహించినట్లు ప్రచారం జరుగుతోంది. సొమ్ముతో పాటు ఏపీఐఐసీ చైర్మన్ పదవి ఇస్తామని హామీ ఇవ్వడంతో ఆయన మొత్తబడినట్లు టీడీపీ వర్గాలు చర్చించుకుంటున్నాయి.

ముద్దరబోయిన వర్గం ఆగ్రహం..

ఇప్పటి వరకు పార్టీలో ముద్దరబోయినకు అన్యాయం జరిగిందనే ఉద్దేశంతో ఆయన వెంట నడిస్తే చివరకు తమను ముంచేసి టీడీపీలోకి వెళ్లడంపై ఆయన వర్గం నాయకులు, కార్యకర్తలు రివర్స్ అవుతున్నారు. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే తామెలా ఆయన వెంట వెళ్తామని, తమకు ఇష్టం వచ్చిన పార్టీలోకి వెళ్తాం గాని, టీడీపీలోకి మాత్రం వెళ్లేది లేదని స్పష్టం చేస్తున్నారు.

వేలం ద్వారా రూ. 3.99 లక్షల ఆదాయం

నెమలి(గంపలగూడెం): నెమలి వేణుగోపాలస్వామి ఆలయంలో రెండు అంశాలకు సంబంధించి సోమవారం నిర్వహించిన బహిరంగ వేలం ద్వారా రూ. 3.99 లక్షల ఆదాయం లభించిందని ఆలయ సహాయ కమిషనర్ ఎన్వీ సాంబశివరావు తెలిపారు. మే ఒకటో తేదీ నుంచి ఏడాది పాటు భక్తులకు ఆలయంలో పొంగలి తయారు చేసేందుకు గ్యాస్ సరఫరా నిమిత్తం నిర్వహించిన పాట రూ. 2.44 లక్షలకు పామర్తి వెంకటకృష్ణ, వాహనాల పార్కింగ్ రుసుం వసూలు చేసుకు కునేందుకు నిర్వహించిన పాటను రూ. 1.55 లక్షలకు జొన్నాడ జోగారావులు అత్యధికంగా పాడి కైవసం చేసుకున్నారు. తిరువూరు గ్రూప్ ఆలయాల మేనేజర్ జె. వెంకటేశ్వరరావు పర్యవేక్షించారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిక

ఇబ్రహీంపట్నం: టీడీపీ నుంచి పలువురు నాయకులు వైఎస్సార్ సీపీలోచేరారు. ఇబ్రహీంపట్నంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో వారికి మైలవరం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎన్నికల పరిశీలకుడు కర్ర హర్షవర్ధన్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. గత కొండపల్లి మున్సిపాల్టీ ఎన్నికల్లో మూడు టీడీపీ వార్డుల విజయంలో కీలకపాత్ర పోషించిన మాజీ వార్డు సభ్యుడు రాయపూడి వెంకటరావు కుటుంబంతో పాటు గోగుల మంగారావు, నడకుదిటి పోతురాజు, బాణావత్ నాయక్, మరి కొందరు వైఎస్సార్ సీపీలో చేరారు. నాయకులు పాల్గొన్నారు.